# ప్రత్యక్ష సాక్షి
తెలుగు దినపత్రిక

RNI No.APTEL/2011/38267

సంపుటి : 16 సంచిక : 070 గురువారం 24-09-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-


## సిఐ రంజిత్ రావ్, ఎస్సై చంద్రకుమార్‌లకు సన్మానం..

ప్రత్యక్ష సాక్షి, సుల్తానాబాద్

వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీ సాయి రెసిడెన్సి అపార్ట్మెంట్లో వినాయకుడి వద్ద స్థానిక సీఐ పోన్నమనేని రంజిత్ రావు , ఎస్ఐ చంద్రకుమార్ లు ప్రత్యేక పూజలు చేశారు, అనంతరం శ్రీ సాయి రెసిడెన్సి అపార్ట్మెంట్ సభ్యులు పోలీస్ అధికారుల కు తీర్థ ప్రసాదాలు అందజేసి ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమం లో కందుకూరి ప్రకాష్ రావు (పెద్దన్న) తో పాటు పలువురు పాల్గొన్నారు...



## దాస్యం వినయ్ భాస్కర్‌తో ఫోన్లో మాట్లాడిన.. ఉద్యమ నేత, మాజీ సీఎం కేసీఆర్

(సాయి.. ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్)

ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ ఎంజీఎం సందర్శన సందర్భంగా పోలీసుల దాడిలో గాయపడిన నేపథ్యంలో... తెలంగాణ రాష్ట్ర సాధకుడు, ఉద్యమ నేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు ఫోన్లో దాస్యం వినయ్ భాస్కర్ తో మాట్లాడారు. ఆరోగ్య విషయాలు వాకబు చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగించాలని, ప్రజలకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని స్పష్టం చేశారు. తమ్ముడు వినయ్ ఉద్యమ నాటి గుర్తులను మళ్ళీ గుర్తు చేశావు" అని కేసీఆర్ అన్నారు.కాగా మాజీ మంత్రివర్యులు, బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ , మాజీ మంత్రివర్యులు, శాసనసభ బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు సైతం వినయ్ భాస్కర్ ని ఫోన్లో పరామర్శించారు





## గణపతి నవరాత్రి ఉత్సవాల ముగింపు వేళ..







సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు పదవరోజు ముగింపు వేళ ఉత్తిష్ట గణపతి ఆరాధన నిర్వర్తించి రుద్రేశ్వరునికి రుద్రాభిషేకం ప్రతిష్ట గణపతిని పది రోజులపాటు పూజల అనంతరం గణపతి అధర్వణ శీర్షిక మూలమంత్ర యుక్తంగా పూజలు నిర్వహించి కలుష ఉద్వాసన అనంతరం స్వామి వారిని ఐరావతం వాహనంపై ఊరేగింపుగా ప్రాచీన కోనేరు వరకు మంగళ వాయిద్యాలతో మహిళల మంగళహారతులతో వేదమంత్రాల మధ్య స్వామి వారిని ప్రాచీన కోనేరులో గత 40 సంవత్సరాలుగా ఆది గణపతికి శ్రీ చక్ర స్నానాన్ని ఆచరించడం సాంప్రదాయ బద్ధంగా వస్తున్న ఆచారం. ఈ సంవత్సరం కూడా ఆగమ శాస్త్రానికి అనుగుణంగా శాస్త్రో క్తంగా వేద పటణాల మధ్య గంగమ్మ ఒడిలో శ్రీ చక్ర స్నానం స్వామివారికి నిర్వర్తించడం జరిగినది. ఈరోజు పల్లకి సేవలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త సినీ రచయిత గాయకుడు తనికెళ్ల భరణి ములుగు ఏటూరు నాగారం ప్రాంతాలలో షూటింగ్ నిమిత్తం వచ్చి ఈ దేవాలయంలో పూజలు నిర్వర్తించుకొని వాహన సేవలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకతీయ కట్టడాలు వారు చేసిన సేవలు ప్రపంచానికి ఆదర్శమని కరువు కాలంలో ప్రజల దాహార్తి తీర్చ డానికి రైతుల కొరకు సాగునీరు త్రాగునీరు కొరకు గొప్ప సేవలు అందించారని ఆయన వ్యాఖ్యా నించారు మరియు నూతనంగా నియమించబడ్డ కూడా చైర్మన్ గుండు సుధారాణి వారి భర్త గుండు ప్రభాకర్ దేవాల యాన్ని సందర్శించిన సందర్భంలో వారికి ఆలయం మర్యాదలతో స్వాగతం పలికి పూజలు నిర్వర్తింపజేసి ప్రాచీన కోనేరు లో జరిగిన శ్రీ చక్ర స్నానంలో వారు ఇరువురు దంపతులు పాల్గొని,చక్ర స్నానాన్ని ఆచరిం చారు..

వందలాదిమంది భక్తులు మహాగణపతి ధ్వజాలను జెండాలను స్వీకరించి గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేస్తుండగా భక్తులు అందించిన మట్టి గణపతులను కోనేరులో నిమజ్జనం చేయడం జరిగినది గణపతికి నీరాజన మంత్రపుష్పములు సమర్పించి భక్తుల తలలపై గంగా జలాన్ని చల్లడం జరిగినది అనంతరం గుండు సుధారాణి మాట్లాడు తూ మేము నూతనంగా కూడా చైర్మన్ బాధ్యతలు తీసుకున్న తర్వాత పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో జిల్లా కలెక్టర్ బాజ్పై తో కలిసి సమీక్ష నిర్వర్తించడం జరిగినది. వేయి స్తంభాల గుడి అభివృద్ధికి నిధులు సమృద్ధిగా ఉన్నందున వాటి ద్వారా దేవాలయం ముందు భాగంలో గతంలో న్యాయస్థానాలని ఆశ్రయించిన గృహ యజమానులు న్యాయ స్థానాలకు వెళ్లడం వల్ల న్యాయ స్థానం కాకతీయ పట్టణ అభి వృద్ధి సంస్థకు అనుకూలంగా తీర్పు వచ్చిందని గృహ యజ మానులతో చర్చించి వారిని ఒప్పించి వారికి నష్టపరిహారం చెల్లించి గృహాలను తొలగించి అభివృద్ధి పరుస్తామని వరంగ ల్ కి ఎయిర్పోర్ట్ రావడం వల్ల వరంగల్ నగరం అభివృద్ధి చెందుతుందని ట్రై సిటి అభివృద్ధి పరచుకోవాల్సిన అవసరం ఉందని టూరిజం పరంగా కాకతీయ కట్టడాలన్నీ కూడా అభివృద్ధి పరచుకోవా ల్సిన అవసరం ఉందని దాని కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా హైదరాబాద్ తరు వాత వరంగల్ ను అభివృద్ధి పరచాలని భావనతో ఉన్నా దని ఆమె తెలియపరుస్తూ నేను తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్గా ఉన్న సందర్భంలో అక్కడి వెంకటేశ్వర స్వామికి ఉత్స వాల తరువాత శ్రీ చక్రస్నానా న్ని ఏర్పాటు చేసే వారిని మళ్లీ ఈ దేవాలయంలో శ్రీ చక్ర స్నానాన్ని చూస్తున్నానని చాలా ఆనందంగా ఉందని ఆమె పేర్కొన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో డి అనిల్ కుమార్ ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, మణికంఠ శర్మ, ప్రణవ్ శ్రవణ్ కాసిలింగాచారి వేముగంటి దత్తు శర్మ సేవా సమితి సభ్యులు కట్ల రాజు గరిగే అశోక్ కంజుల మహేష్ వంశీ ప్రభాకర్ గౌడ్ విజయమ్మ తదితరులు పల్లకి సేవలో పాల్గొన్నారు..

## ఉచిత నాణ్యమైన విద్య, వైద్యం..అందించే వారికే ఓటు వేయాలి..

### ఎంజీఎం సమస్యలను తెలుసు కునేందుకు వెళ్లిన.. మాజీ ఎమ్మెల్యే దాస్యం పై దాడి హేయమైన చర్య.. : బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు.. దుగ్గంపూడి రంజిత్ రెడ్డి



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

ఎంజీఎం హాస్పిటల్ లో పర్య టించి అక్కడి సమస్యలు పరిష్కరించాల్సింది పోయి సమస్యలను తెలుసుకునేందు కు వెళ్లిన మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ పై దాడి హేయమైన చర్య అని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత దుగ్గంపూడి రంజిత్ రెడ్డి విమర్శించారు.వరంగల్ పశ్చిమలో ఎమ్మెలే..నాయిని రాజేందర్ రెడ్డీనా.. ఆయన అల్లుడా అంటూ ఆయన ప్రశ్నించారు.ఆంధ్ర నుండి వచ్చి తెలంగాణలో బెదిరింపులు చేస్తే సహించేది లేదన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం పౌరుల హక్కు అయినా ఉచిత విద్య, ఉచిత వైద్యం పేద, ధనికా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికి సమానంగా నాణ్యమై న సేవలు అందించే వారినే ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవా లి అన్నారు.బుధవారం హనుమకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రంజిత్ రెడ్డి మాట్లాడుతూ గత కొంత కాలంగా ప్రజలను చైత న్యం చేసేందుకు ఉచిత విద్య, వైద్యం ప్రభుత్వాలు అందించా లనే నినాదంతో అనేక కార్యక్ర మాలు నిర్వహిస్తున్నామని అన్నారు.ఏ ఎన్నిక జరిగిన ప్రజలు తమ ప్రాథమిక హక్కు అయినా ఉచిత విద్య వైద్యం అందించే వారికి ఓటు వేస్తా మని కరాకండిగా చెప్పాలని సూచించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డినా.. ఆయన అల్లుడా అనే అనుమానాలు ప్రజలకు తలెత్తుతున్నాయని అన్నారు. ఏకంగా ఆయన అల్లుడు, అధికారులకు ఆదేశాలిస్తూ దానిని సోషల్ మీడియాలో ప్రచారం చేసు కుంటున్నారని అన్నారు. తన మాట వినని యువకులపై కేసులు పెట్టిస్తూ ఆంధ్ర నుండి వచ్చిన వ్యక్తి తెలంగాణలో బెదిరింపులు చేస్తున్నారని వాపోయారు.

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తనపై చేసిన విమర్శలు నిజమని నిరూపిస్తే దేనికైనా సిద్ధమే అన్నారు. తాను కుటుంబంతో ప్రమాణం చేస్తానని ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి తమ కుటుంబం పై ప్రమాణం చేయాలని అన్నా రు.నగరంలో భూకబ్జాలు చేసేం దుకు ఒక టీంను పెట్టుకొని వారి ఆధ్వర్యంలో అడుగడు గున భూకబ్జాలు చేస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా రాజేందర్ రెడ్డి పద్ధతి మార్చుకోవాలని లేకపోతే ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు అని హెచ్చరించారు. నగర అభివృద్ధి గురించి మాట్లాడు.. సిటీ లో ఒక్క పని జరుగుతలేదు, ఎంజీఎం పరిస్థితి చూసి, కేసీఆర్ 33 అంతస్థుల పెద్ద హాస్పిటల్ కట్టిస్తే,దాన్ని ఎస్టిమేట్స్ పెంచి వాటాలు పంచుకొని కాల యాపన చేస్తున్నారు, ఈరోజు ఎంజీఎం పోయి చూడు అక్కడ రోగుల పరిస్థితి ఎంత దారుణం గా ఉందో, మీ ప్రభుత్వం వచ్చా క ఒక్క ప్రభుత్వ స్కూల్ కి అయిన ఒక్క రూపాయి అయి న ప్రభుత్వం నుండి నిధులు తెచ్చావా ?? మా యువజన నాయకులు కార్యకర్తల గురించి ఇంకో సారి తప్పుడు మాటలు మాట్లాడితే నువ్వు ఎక్కడా.. ఎక్కడ ఏం ఏం సెటైల్మెంట్స్ చేస్తున్నావో.. ఆధారాలతో సహా బయట పెడుతం జాగ్రత్త ! మీము పాలిటెక్నిక్ విద్యార్థుల గురించి కొట్లాడినం, ఆయుష్ విద్యార్థుల గురించి కొడ్లాడినం, అందరికి సమాన మైన విద్య వైద్యం గురించి కొట్లాడితున్నం, ఈరోజు పాలిటెక్నిక్ విద్యార్థుల పోరాట ఫలితం ఈ ప్రభుత్వా నికి ఒక చెంప పెట్టు, గుర్తు పెట్టుకో యువతని టచ్ చేస్తే నిన్ను బయట తిరగకుండా చేస్తాం.

వినాయక చవితి సంధర్భంగా నియోజకవర్గంలో ఉన్న అన్ని మండపాలలో ఉన్న కమిటీ వారు మమ్మల్ని ఆహ్వానించారు. పోతే తప్పు ఏం ఉంది, నిన్ను పిలిస్తే నువ్వు కూడా వెళ్ళు.. ఎవరు వద్దు అంటలేరు కదా, నేను నియోజ కవర్గ పరిధిలోని సుమారు 700 మంది పైగా విద్యార్థులకి చదువుకి సహాయం చేసి వారి విద్య అభివృద్ధి కి సహాయం చేసాను,నువ్వు ఒక్క విద్యార్థి కి అయిన సహాయం చేసావా?? అందులో పార్టీ కార్యకర్తలు ఉన్నారు,ఆటో డ్రైవర్ల పిల్లలు ఉన్నారు, స్ట్రీట్ వెండోర్స్ ఉన్నా రు, కూలి పని పిల్లలు ఉన్నారు, నువ్వు కనీసం మీ కార్యకర్తల పిల్లల కి అయిన సహాయం చేసావా?? ఇది నీకు చివరి హెచ్చరిక ఇంకో సారి నా గురించి కానీ, మా యువ నాయకుల గురించి గాని, మాట్లాడితే మర్యాదగా ఉండదు అని హెచ్చరించారు ఈ మీడియా సమావేశంలో మాజీ కార్పొరేటర్ సోదా కిరణ్ , నేతలు విజయపాల్ రెడ్డి,పులి విక్రమ్,మనోజ్,కరుణ్ రావు, మడిశెట్టి వరుణ్, ఫిరోజ్, సునీల్ శ్యామ్,అభి,శ్రీకాంత్ పాల్గొన్నారు

## డాక్టర్ అనితారెడ్డికి శ్రీ గణేష్ ఎక్సలెన్సి అవార్డు...2026



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

మనం ఫౌండేషన్ మరియు గ్లోబల్ హ్యూమన్ రైట్స్, యాంటీ కరప్షన్ ఉ కన్జ్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండి యా ట్రస్ట్ వారు డాక్టర్ అనితా రెడ్డి చేస్తున్న సమాజ సేవ మరియు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు గుర్తించి గణేష్ ఎక్స లెనెస్సి అవార్డు, సర్టిఫికేట్ అందించారు,మట్టి వినాయకు లను పెట్టాలని ప్రోత్సాహిం చడం, మట్టి వినాయకులను ఉచితముగా అందించడం, గణేష్ నవరాత్రులలో ప్లాస్టిక్ నివారణ, డిజే నివారణ మరియు పర్యావరణ వ్యవస్థ కు పని తలపెట్టేవి, ఏవి ఉపయోగించ వద్దని అవగా హన కార్యక్రమాలు చేపట్టారు , ఆరోగ్యకరమైన సమాజానికి యువత సన్మార్గమార్పుకు డాక్టర్ అనితా రెడ్డి అందిస్తున్న సేవలను గుర్తించి సంస్థ ఫౌండర్ చైర్మన్ అడ్వకేట్ డాక్టర్ చక్రవర్తి అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు.పర్యావ రణ పరిరక్షణకు చెట్లు పెంచ డం,చెట్లు నరుకుటను అరికట్ట డంలో డాక్టర్ అనితా రెడ్డి పిల్లలను యువతను పెద్దలను, తీర్చిదిద్దుతున్న తీరు అవగా హన కార్యక్రమాలు చాలా స్ఫూర్తిగా ఉ న్నాయని అన్నా రు.

గణేష్ నవరాత్రులలో పర్యావరణ హితం కోరే కార్యక్రమాలు చేసే వారికి ఈ అవార్డు ఇస్తామని ఈ సారి డాక్టర్ అనితా రెడ్డి కి ఇవ్వడం సంస్థలకే గర్వకారణం అన్నా రు, పర్యావరణాన్ని కాపాడడం అంటే మనల్ని మనం కాపాడ డం, ఏ కాక భావితరాలకు మంచి పర్యావరణ జీవనాన్ని బహుమతిగా ఇవ్వడం అని, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు బాధ్యతగా పాటు పడాలని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు.ఏ అవార్డు తీసుకు న్నా ఆ అవార్డు కు వన్నె తెచ్చేలా పనిచేయ గలగాలని నమ్మే వ్యక్తిని నేను మాటలు చెప్పి కాదు పనిచేసి చూపిస్తా నని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు.


## జగిత్యాల రూరల్ మండలంలో పలు గణేష్ మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డా. బోగ శ్రావణి

కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జగిత్యాల రూరల్ మండలంలోని జాబితాపూర్, పొలాస, తక్కల్లపెల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన పలు గణేష్ మండపాలను బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డా. బోగ శ్రావణి సందర్శించారు. ఈ సందర్భంగా గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా. బోగ శ్రావణి మాట్లాడుతూ, గణనాథుడి ఆశీస్సులతో జగిత్యాల నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్న మండపాల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ మండల ముఖ్య నాయకులు, గ్రామస్తులు, యువత, మహిళలు, గణేష్ ఉత్సవాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## గణేశ్ మండపానికి డీజే బాక్సుల విరాళం..




లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

ముత్తారం మండల కేంద్రంలోని కుమ్మరిపల్లె యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన గణేశ్ మండపానికి మాజీ జెడ్పీటీసీ నాగినేని జగన్‌మోహన్‌రావు రూ. 10,000,ముత్తారం మాజీ సర్పంచ్ తాటిపాముల వకుళారాణి–శంకర్ దంపతులు రూ. 10,000 చొప్పున మొత్తం రూ. 20,000 ఆర్థిక సహాయం అందజేశారు.గణేశ్ మండపం వద్దకు డీజే బాక్స్ ల కోసం నగదును అందజేశారు.ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ..గణేశ్ ఉత్సవాల నిర్వహణకు తమకు ఆర్థిక సహాయం అందించిన మాజీ జెడ్పీటీసీ జగన్‌మోహన్‌రావు,మాజీ సర్పంచ్ తాటిపాముల వకుళారాణి–శంకర్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.తమకు అండగా నిలిచి ఉత్సవాల నిర్వహణకు సహకరించడం సంతోషంగా ఉందన్నారు.అందరి సహకారంతో గణేశ్ ఉత్సవాలను ఘనంగా,భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో ముత్తారం మండల వార్డ్ సభ్యులకు ఫోరం అధ్యక్షులు కుక్కల చంద్రమౌళి,పలువురు పాల్గొన్నారు.

# ప్రజా చైతన్య కార్యక్రమాల్లో బహుజన సమాఖ్యను భాగ స్వామ్యం చేయాలని.. ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా... డాక్టర్. పెరుమాండ్ల రామకృష్ణ



**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

పలు సమస్యల పరిష్కారం కోసం బహుజన కల్చరల్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బహుజన కల్చరల్ ఫెడరేషన్ ప్రతినిధులు తమ సమస్యలను డాక్టర్ రామకృష్ణ దృష్టికి తీసుకెళ్లారు. వారి సమస్యలను సానుకూ లంగా పరిశీలించిన డాక్టర్ రామకృష్ణ మాట్లాడు తూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు సంబం ధిత మంత్రులు, అధికారులతో కూడా మాట్లాడి, సాధ్యమై నంత త్వరగా సమస్యలకు పరిష్కారం లభించేలా చర్యలు తీసుకు నేందుకు నా వంతు ప్రయత్నం చేస్తాను. ప్రజా చైతన్య కార్యక్రమాల్లో బహుజన కల్చరల్ ఫెడరేషన్ వంటి సామాజిక సంస్థలను మరింత భాగస్వామ్యం చేసే అంశాన్ని కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాను" అని డాక్టర్ రామకృష్ణ పేర్కొన్నారు. బహుజనులు, వెనుకబడిన వర్గాలు, అర్హులైన ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, హక్కులు సమర్థవంతంగా అందేలా సంబంధిత వర్గాలతో సమన్వయం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో బహుజన కల్చరల్ ఫెడరేషన్ ప్రతినిధు లు అశోక్, శరత్, నర్సింగం, కందిక సుధాకర్, కోటేశ్వర్ తదితరులు, అలాగే స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# అగ్గిమల్లలో చెరువు కట్టపై విద్యుత్ స్తంభాల ఏర్పాటు ప్రారంభం

## గ్రామ సర్పంచ్ కంకణాల వసంత లక్ష్మణ్





**కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం అగ్గిమల్ల గ్రామంలో పోచమ్మ ఆలయం నుంచి బతుకమ్మ కుంట మీదుగా మైసమ్మ ఆలయం వరకు చెరువు కట్టపై నూతనంగా విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులను గ్రామ సర్పంచ్ కంకణాల వసంత లక్ష్మణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చేతుల మీదుగా పనులకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి, మండల ఎంపీవో ప్రదీప్, జేఎల్ఎం అరుణ్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. చెరువు కట్టపై విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేయడంతో రాత్రి వేళల్లో ప్రజలకు, ఆలయాలకు వచ్చే భక్తులకు మరింత సౌకర్యంగా ఉంటుందని గ్రామస్థులు తెలిపారు. ఈ పనులు ప్రారంభం కావడం పట్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

# మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అశ్వంత్ కుమార్‌కు ఘనంగా 51వ జన్మదిన వేడుకలు..



**యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్**

నిజామాబాద్ జిల్లా బోధన్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అశ్వంత్ కుమార్ గారి 51వ పుట్టినరోజు వేడుకలు బుధవారం రోజున తన కార్యాలయం నందు నిర్వహించారు ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. సహోద్యోగులు, సిబ్బంది ఆయనకు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్ష లు తెలిపారు. అనంతరం అశ్వంత్ కుమార్ కేక్ కట్ చేసి సిబ్బందికి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై చూపిస్తున్న ఆదరాభిమానాలకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పోతంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా గంధపు దత్తుకు డాక్టర్ ఎం ఏ హకీమ్ ఘన సన్మానం..

**యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్**

నిజామాబాద్ జిల్లా పోతంగల్ ఉమ్మడి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా గంధపు దత్తు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు, సామాజిక సేవకుడు డాక్టర్ ఎం.ఏ. హకీమ్ పాల్గొని నూతన అధ్యక్షుడిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం.ఏ. హకీమ్ మాట్లాడుతూ.. ప్రజలకు సమాచారం చేరవేయడంలో విలేకరుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రజా సమస్యలు, ప్రభుత్వ కార్యక్రమాలు, సామాజిక అంశాలు వేగంగా ప్రజలకు చేరుతున్నాయని తెలిపారు. ప్రజలకు, పాలనకు మధ్య మీడియా ఒక సమాచార వారధిగా పనిచేస్తుందని పేర్కొన్నారు. విలేకరి అనే పదం ఎంతో బాధ్యతతో కూడుకున్నది. ఎవరికి నచ్చినా,నచ్చకపోయినా వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావడం వారి బాధ్యత. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా పాత్ర ప్రత్యేకమైనది" అని హకీమ్ అన్నారు. పోతంగల్ మండలంలో ఉమ్మడి ప్రెస్‌క్లబ్ ఏర్పాటు కావడం సంతోషకరమని, మిత్రుడు గంధపు దత్తు అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం గర్వంగా ఉందని తెలిపారు. గతంలో ఉపాధ్యక్షుడిగా కొనసాగిన దత్తు ప్రస్తుతం అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించడం అభినందనీయమన్నారు. జర్నలిస్టులందరినీ సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆకాంక్షించారు.

ప్రజా సమస్యలే ప్రెస్‌క్లబ్ ప్రధాన లక్ష్యం నూతన అధ్యక్షుడు గంధపు దత్తు మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ప్రెస్‌క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టులందరినీ కలుపుకుని ముందుకు సాగుతూ మండలంలోని ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు సమాజహితానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు.



వార్త రాయడం మాత్రమే కాకుండా.. ప్రజల సమస్యలకు గొంతుకగా నిలవడం జర్నలిస్టుల బాధ్యత. ప్రెస్‌క్లబ్ వేదికగా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తాం" అని దత్తు తెలిపారు.

జర్నలిస్టుల ఐక్యత, పరస్పర సహకారంతో ప్రెస్‌క్లబ్‌ను మరింత బలోపేతం చేయాలని పలువురు ఆకాంక్షించారు. ప్రజల సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువచ్చి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో మీడియా మరింత చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు, సామాజిక సేవకులు, బీఆర్ఎస్ అభిమానులు, స్థానికులు పాల్గొని గంధపు దత్తుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతలు ప్రజాసేవకు మరింత ఉపయోగపడాలని ఆకాంక్షించారు.

# మున్సిపాలిటీ కార్యాలయంలో ఆయుర్వేద మెడికల్ క్యాంపు..

**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మందమర్రి నేషనల్ 11వ ఆయుర్వేద ధన్వంతర మహర్షి జయంతి సందర్భంగా మందమర్రి మున్సిపాలిటీ ఆఫీసులో ఆయుర్వేద మెడికల్ క్యాంపు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ టీ. రాజలింగు, ఆర్ ఓ కృష్ణ ప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి మెడికల్ క్యాంపు ను ప్రారంభించారు. డాక్టర్ వందన మేడం ఫార్మాసిస్టు లక్ష్మి, యోగ ఇన్స్ట్రక్టర్ రాశీమోహన్, శైలజ, కమలాకర్, కిషన్ రఘురామ్,మున్సిపల్ ఉద్యోగులు, పట్టణ ప్రజలు, పాల్గొన్నారు.



# హృదయాన్ని కదిలించేది కవిత్వం..

## ప్రముఖ సామాజికవేత్త బిఎస్ రాములు



**(ప్రత్యక్ష సాక్షి, హైదరాబాద్)**

వ్యక్తులను సమాజాన్ని మార్చేది హృదయాన్ని కదిలించేది కవిత్వమని సామాజికవేత్త తెలంగాణ బీసీ కమిషన్ తొలి చైర్మన్ బి.ఎస్ రాములు అన్నారు. భవానీ సాహిత్య వేదిక కరీంనగర్ మరియు అక్షర కుసుమాలు సుందరయ్య భవన్ ప్రగతి నగర్ హైదరాబాద్ లో జరిగిన పుస్తకావిష్కరణ సభకు ముఖ్య అతిథిగా హాజరై వైరాగ్యం ప్రభాకర్ సంపాదకత్వంలో వెలువడిన యుద్ధం మొదలైంది కవితా సంకలనం మరియు ప్రముఖ కవుల ముందు మాటల సంకలనం హృదయ పీఠిక రెండు పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం వల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతుందని,మత్తు పదార్థాల వల్ల జరిగే నష్టాలను ప్రతిబింబించేలా కవితలు ఉన్నాయని, యువతను మత్తుపదార్థాల నుండి దూరం చేసే దిశగా ఈ కవితలు రచించారని అన్నారు. డాక్టర్ కాంచనపల్లి గోవర్ధన్ రాజు హృదయ పీఠిక పుస్తకాన్ని పరిచయం చేస్తూ ప్రముఖ కవుల హృదయ స్పందనల సమాహారమే ఈ సంకలనమని ,ఈ పుస్తకం ద్వారా పలు గ్రంథాల పరిచయం కలుగుతుందని అన్నారు. నేటినిజం సంపాదకులు బైస దేవదాసు మాట్లాడుతూ కవిత్వం ఆనందాన్ని కలిగించడమే కాకుండా ఆలోచన చేసే విధంగా ఉండాలని అప్పుడే సమాజంలో, వ్యక్తులలో మార్పు సాధ్యమని అన్నారు. మరొక అతిథి సాదనాల వెంకటస్వామి నాయుడు మాట్లాడుతూ యుద్ధం మొదలైంది కవితా సంకలనం మత్తు పదార్థాల వాడకంలో జరిగే నష్టాలను వివరించడమే కాకుండా యువతను పక్కదారి పట్టకుండా చక్కని సందేశాత్మకమైన కవితలతో కూడి ఉన్నదని అన్నారు. కార్యక్రమంలో వనజా బలసాని యుద్ధం మొదలైంది పుస్తకంపై సమీక్ష చేశారు. కార్యక్రమంలో కథ మంచికి చిత్ర దర్శకురాలు నాగశ్రీ బలధారి ,తూము నరసయ్య ,మహ్మద్ ఖాలీద్ ,వేము వందనం, డాక్టర్ షహనాజ్ బతుల్ , అనిత రాణి కాంచనపల్లి, దొమ్మాట శ్రీకాంత్ గౌడ్, కప్పల అజయ్, రఫూవుద్దీన్, కొండముది పద్మజ, ఈ నవనీత రావు ,ఏరువ వెంకటేశం, కేశరాజు వెంకట ప్రభాకర్ రావు,న్యాలకంటి నారాయణ,జి. కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డులు పేద ప్రజలకు వరం లాంటివి..

## మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్

**బుర్ర రవి ప్రత్యక్ష సాక్షి పెగడపల్లి మండలం**

రేవంత్ రెడ్డి గారి తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ సందర్భంగా ఈరోజు పెగడపల్లి మండలంలోని ల్యాగలమర్రి గ్రామంలో స్థానిక సర్పంచ్ ఎల్కటూరి రవి తో కలిసి స్మార్ట్ రేషన్ కార్డులో పంపండి చేసినా మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు గౌడ్ అనంతరం చైర్మన్ మాట్లాడుతూ పేదలకు నిరంతరం రేషన్ కార్డులు మంజూరు చేస్తూ పేద వర్గాల అభివృద్ధికి తెలంగాణ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు అలాగే

భారత దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో మాత్రమే పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ ప్రజా ప్రభుత్వం అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కదారి తిరుపతి మండల నాయకులు చెట్ల కిషన్



చాట్ల విజయభాస్కర్ మారం కొమురయ్య కర్ణ కంటి మల్లారెడ్డి పాపిరెడ్డి కల్లేపల్లి రాజు ఉప సర్పంచ్ పుప్పాల అంజయ్య జిపిఓ సాదుల్ల పంచాయతీ కార్యదర్శి శంకర్ పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు

# కార్యకర్తను పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కదారి తిరుపతి..



**బుర్ర రవి ప్రత్యక్ష సాక్షి పెగడపల్లి మండలం**

ల్యాగలమర్రి కి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనుమాండ్ల లచ్చిరెడ్డి కుమారుడు హనుమాన్ల మనోజ్ రెడ్డి ఇటీవల ఆక్సిడెంట్ గురై చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వారిని కలిసి ఆరోగ్య విషయాలు తెలుసుకుని పరామర్శించారు.. అనంతరం పార్టీ అధ్యక్షులు తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ గారి సహకారంతో మనోజ్ కు అవసరమైన చికిత్సలకు పార్టీ పక్షాన ఆర్థికంగా సహకారం చేస్తామని అన్నారు..

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కదారి తిరుపతి మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ డైరెక్టర్లు చెట్ల కిషన్ చాట్ల విజయభాస్కర్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్ణ కంటి మల్లారెడ్డి మారం కొమురయ్య కల్లేపల్లి రాజు వుమంతుల పాపిరెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు..

# బండి రమేష్‌కి రోజ్‌వుడ్ మహా గణపతిని బహూకరించిన కిలారు శ్రీనివాసబాబు..

**ఎం లక్ష్మి – ప్రత్యక్ష సాక్షి (కూకట్ పల్లి)**

వినాయక చవితి పర్వదినం సందర్భంగా కూకట్పల్లిలో కాంగ్రెస్ నాయకుల మధ్య ఆత్మీయ వాతావరణం నెలకొంది. పండుగ సందర్భంగా కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్‌ను వసంతనగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కిలారు శ్రీనివాసబాబు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కారం.. బండి రమేష్‌ను శాలువా, పుష్పగుచ్ఛంతో కిలారు శ్రీనివాసబాబు ఘనంగా సత్కరించారు. అనంతరం వినాయక చవితి పర్వదినానికి గుర్తుగా మహా గణపతి రోజ్‌వుడ్ విగ్రహాన్ని బహూకరించారు. గణనాథుడి విగ్రహాన్ని అందజేస్తూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన నాయకులు, కార్యకర్తలు కూడా బండి రమేష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

పండుగ వేళ ఆత్మీయ కలయిక.. వినాయక చవితి సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమం భక్తి, ఆత్మీయతలతో సాగింది. పండుగ నేపథ్యంలో నాయకులు, కార్యకర్తలు ఒకరినొకరు పలకరించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గణనాథుడి విగ్రహాన్ని బహూకరించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గణనాథుడి విగ్రహాన్ని బహూకరించడం ద్వారా పండుగ స్ఫూర్తిని చాటినట్లు కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తెలిపారు. గణపతి ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.

సీనియర్ నాయకుల కార్యకర్తల సందడి.. ఈ కార్యక్రమానికి



కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. చావా శ్రీనివాస్, రామారావు, కొఠారి వెంకట్, సురేష్‌మార్, మధుసూదన్, రావూరి శ్రీనివాస్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు. పండుగ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

యువ నాయకుల హాజరు.. కార్యక్రమంలో యువ నాయకులు నాగాంజనేయులు, హరి ప్రసాద్, అమరేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సీనియర్ నాయకులతో పాటు యువ నాయకులు పాల్గొనడంతో కార్యక్రమం సందడిగా సాగింది.

భక్తి.. ఆత్మీయతల కలయిక.. వినాయక చవితి పర్వదినం సందర్భంగా నిర్వహించిన సత్కారం, గణపతి విగ్రహ బహూకరణ కార్యక్రమం స్థానిక కాంగ్రెస్ నాయకుల మధ్య ఆత్మీయతను ప్రతిబింబించింది. పండుగ వేళ నాయకులు, కార్యకర్తలు కలుసుకుని శుభాకాంక్షలు తెలుపుకోవడంతో కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో ముగిసింది.

# క్యారెట్ జ్యూస్‌ను అసలు రోజూ ఎంత తాగాలి..?




మనకు అందుబాటులో ఉన్న అనేక రకాల కూరగాయల్లో క్యారెట్లు కూడా ఒకటి. వీటిని చాలా మంది తరచూ ఉపయోగిస్తుంటారు. క్యారెట్లను నేరుగా అలాగే తినవచ్చు. లేదా కూరల్లో వేసి వండుకుని తినవచ్చు.అయితే క్యారెట్లను రోజూతినడం కష్టంగాఉందని భావించే వారు వీటితో జ్యూస్ తయారు చేసి నిల్వ చేసుకుంటే దాన్ని రోజూ కొద్ది మొత్తంలో తాగవచ్చు. క్యారెట్ జ్యూస్‌ను రోజుకు 120 ఎంఎల్ మోతాదులో తాగితే చాలు. దీంతో అనేక లాభాలు కలుగుతాయి. ఇక పోషకాహార నిపుణులు చెబుతున్న ప్రకారం క్యారెట్ జ్యూస్‌ను ఉదయం పరగడుపునే సేవించాలి. దీంతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు. క్యారెట్ జ్యూస్‌ను రోజూ తాగడం వల్ల పలు వ్యాధులను సైతం నయం చేసుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ జ్యూస్ మనకు ఎంతగానో మేలు చేస్తుందని అంటున్నారు.

**కళ్ల ఆరోగ్యానికి..:** క్యారెట్లలో బీటా కెరోటిన్, లుటీన్, జియాజాంతిన్ అనే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి కళ్లకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. కళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. కంటి చూపు మెరుగు పడేలా చేస్తాయి. వృద్ధాప్యం కారణంగా కళ్లలో వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకుంటాయి. దీంతో కంటి ఆరోగ్యం మెరుగు పడుతుంది. క్యారెట్ లలో విటమిన్ సి, ఎ అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తాయి. తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో శరీరం ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. రోగాలను తగ్గిస్తుంది. ముఖ్యంగా సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు.

## ఏ సమయంలో తాగితే మంచిది..?

**చర్మ సంరక్షణకు..:** క్యారెట్ జ్యూస్‌ను తాగడం వల్ల అందులో ఉండే బీటా కెరోటిన్ చర్మాన్ని సురక్షితంగా ఉంచుతుంది. సూర్యకాంతి వల్ల చర్మానికి జరిగే నష్టాన్ని నివారిస్తుంది. దీంతో చర్మం సహజసిద్ధంగా కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. క్యారెట్లలో ఉండే విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. దీని వల్ల చర్మం సాగే గుణాన్ని పొందుతుంది. ఎల్లప్పుడూ యవ్వనంగా కనిపిస్తారు. వృద్ధాప్య ఛాయలు తగ్గిపోతాయి. క్యారెట్ జ్యూస్‌లో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది బీపీని నియంత్రించడంలో సహాయం చేస్తుంది. ఈ జ్యూస్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గుతాయి. ఫలితంగా గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు.

**క్యాన్సర్ రాకుండా..:** క్యారెట్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా కెరోటినాయిడ్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ కణాలను నాశనం చేస్తాయి. దీంతో పలు రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. క్యారెట్ జ్యూస్‌ను ఉదయం సేవిస్తేనే అధిక ప్రయోజనం ఉంటుందని, ఆ సమయంలో క్యారెట్ జ్యూస్‌ను తాగితే అందులో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. క్యారెట్ జ్యూస్ ను ఉదయం తాగడం వల్ల శరీరంలో శక్తి స్థాయిలు పెరిగి రోజంతా ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. బద్ధకం పోతుంది. నీరసం, అలసట తగ్గుతాయి. క్యారెట్ జ్యూస్ తాగితే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అందులో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. ఇలా క్యారెట్ జ్యూస్ ను రోజూ తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.



# ఫాయిల్స్‌తో ప్రమాదమే!

ఆరోగ్యంపై శ్రద్ధ పెరగడంతో చాలామంది అల్యూమినియం పాత్రలను పక్కన పెట్టేస్తున్నారు. వీటిలో వంట చేసుకోవడం తగ్గిస్తున్నారు. అదే సమయంలో.. అల్యూమినియం ఫాయిల్స్‌ను ఎక్కువగా వాడుతున్నారు. ముఖ్యంగా, ఆఫీస్ లంచ్ బాక్స్.. పిల్లల టిఫిన్ ప్యాక్ చేయడానికి వీటినే ఆశ్రయిస్తున్నారు. అల్యూమినియం ఫాయిల్ బాక్స్‌లలో ఆహారాన్ని స్టోర్ చేసుకుంటున్నారు. అయితే, అల్యూమినియం పాత్రలో వండటం కన్నా.. ఇలా 'ఫాయిల్స్'లో ఆహారాన్ని ప్యాక్ చేయడం మరింత ప్రమాదకరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అల్యూమినియం పాత్రలతో పోలిస్తే.. ఫాయిల్స్ చాలా పలుచగా ఉంటాయి. వేడివేడి ఆహారపదార్థాలు, ఆమ్ల గుణం కలిగిన కూరగాయలను ప్యాక్ చేసినప్పుడు రసాయన చర్యకు గురవుతాయి. వీటిల్లోంచి ప్రమాదకర రసాయనాలు విడుదలై.. ఆహారంలో కలిసిపోతాయి. అవి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపిస్తాయని ఓ అధ్యయనం వెల్లడించింది.

ముఖ్యంగా మూత్రపిండ వైఫల్యం ఉన్న రోగులకు అల్యూమినియం ఎక్కువ ప్రమాదం కలిగిస్తుందట. ఈ ఖనిజం శరీరంలోకి ఎక్కువగా చేరడం వల్ల కండరాల బలహీనత, ఎముకల నొప్పి, మూర్ఛ వ్యాధులు, పిల్లల్లో ఎదుగుదల తగ్గడం మొదలైన సమస్యలు తలెత్తుతా యని అధ్యయనకారులు పేర్కొన్నారు. అంతేకాకుండా.. అల్జీమర్స్, పార్కిన్సన్స్, మల్టిపుల్ స్లెరోసిస్ వంటి నాడీ సంబంధ సమస్యల ప్రమాదం పెరిగే అవకాశం ఉన్నదని వెల్లడించారు. ముఖ్యంగా టమాట, నిమ్మలాంటి ఆమ్ల గుణం కలిగిన పదార్థాలను అల్యూమినియం ఫాయిల్స్‌లో ప్యాక్ చేయవద్దని సూచిస్తున్నారు.

# మీకు ఊలాంగ్ టీ గురించి తెలుసా..? దీన్ని తాగితే ఎన్ని లాభాలు కలుగుతాయంటే..?



మనకు తాగేందుకు అనేక రకాల హెర్బల్ టీలు అందుబాటులో ఉన్నాయి. సాధారణ టీ, కాఫీలకు బదులుగా హెర్బల్ టీలను తాగితే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. కనుకనే చాలా మంది ప్రస్తుతం హెర్బల్ టీలను సేవిస్తున్నారు. అయితే వాటిల్లో ఊలాంగ్ టీ కూడా ఒకటి. ఇది సంప్రదాయ చైనీస్ హెర్బల్ టీ. గ్రీన్ టీ కన్నా అధిక మొత్తంలో యాంటీ ఆక్సిడెంట్లను కలిగి ఉంటుంది. ఈ టీని రోజూ సేవిస్తుంటే అనేక లాభాలను పొందవచ్చు. ఊలాంగ్ టీ కూడా మనకు మార్కెట్‌లో లభిస్తుంది. రోజూ మీరు తాగే టీ, కాఫీలకు బదులుగా ఈ టీనిఒక కప్పుమోతాదులో తాగండిచాలు, అనేకలాభాలను పొందవ చ్చు. ఊలాంగ్ టీలో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఇవి మనల్ని అనేక రోగాల నుంచి బయట పడేస్తాయి. అనారోగ్య సమస్యలను తగ్గిస్తాయి. ఇన్ఫెక్షన్ల నుంచి బయట పడేలా చేస్తాయి. ఊలాంగ్ టీని రోజూ తాగాలని పోషకాహార నిపుణులు సైతం సూచిస్తున్నారు.

**బరువు తగ్గేందుకు..:** ఊలాంగ్ టీని తాగితే శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. ఫలితంగా కొవ్వు కరుగుతుంది. అధికంగా బరువు ఉన్నవారు ఈ టీని రోజూ తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. ముఖ్యంగా పొట్ట దగ్గర ఉండే కొవ్వు కరుగుతుంది. ఊలాంగ్ టీలో పాలిఫినాల్స్, ఈజీసీజీ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి కొవ్వును కరిగించడంలో సహాయం చేస్తాయి. కనుక బరువు తగ్గాలని చూస్తున్నవారు ఈ టీని సేవిస్తుంటే ఉపయోగం ఉంటుంది. ఊలాంగ్ టీలో శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. కాటెకిన్స్, థియాఫ్లేవిన్స్ ఈ టీలో ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీని వల్ల ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. శరీరంలో అంతర్గతంగా, బాహ్యంగా ఉండే వాపులు తగ్గిపోతాయి.

**గుండె ఆరోగ్యానికి..:** ఊలాంగ్ టీని సేవించడం వల్ల గుండె జబ్బుల ముప్పు తగ్గుతుంది. ఈ టీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్ పెరిగేలా చేస్తాయి. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. ఈ టీలో ఎల్-థియానైన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఒత్తిడి, ఆందోళనను తగ్గించి మనస్సు ప్రశాంతంగా మారేలా చేస్తుంది. దీంతో మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. ఊలాంగ్ టీని తాగడం వల్ల శరీరం ఇన్సులిన్‌ను మరింత మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ఈ టీలో అధికంగా ఉండే పాలిఫినాల్స్ రక్తంలో గ్లూకోజ్ లెవల్స్ వేగంగా పెరగకుండా చూస్తాయి. దీని వల్ల డయాబెటిస్ అదుపులో ఉంటుంది.

**ఎముకల ఆరోగ్యానికి..:** ఊలాంగ్ టీని తాగడం వల్ల ఎముకల సాంద్రత పెరిగి ఎముకలు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. ఈ టీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు వృద్ధాప్యంలో ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల సంబంధిత వ్యాధులు రాకుండా చూస్తాయి. ఊలాంగ్ టీలో పాలిఫినాల్స్, ఫ్లోరైడ్ అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి నోట్లో ఉండే బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. దీంతో నోటి దుర్వాసన తగ్గుతుంది. అలాగే దంతక్షయం నివారించబడుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ఊలాంగ్ టీని రోజుకు కప్పు తాగితే చాలు, ఎక్కువ మొత్తంలో తాగాల్సిన పనిలేదు. దీన్ని గోరు వెచ్చగా ఉన్నప్పుడే తాగాలి.

# అసిడిటీ ఇలా దూరం



ఉరుకుల పరుగుల జీవితంలో పడి.. సమయానికి తినలేకపోతున్నారు. బయటి తిండి, మారుతున్న ఆహారపు అలవాట్లతో.. 'అసిడిటీ' బారినపడుతున్నారు. కడుపులో మంట, కడుపుబ్బరం, హార్ట్‌బర్న్ లాంటి సమస్యలతో సతమతం అవుతున్నారు. ఇలాంటి సమయంలో కొందరు దుకాణాల్లో దొరికే అసిడిటీ రెగ్యులేటర్లను ఆశ్రయిస్తుంటారు. ఇన్‌స్టంట్ రిలీఫ్ పొందుతుంటారు. అయితే, ఇలా అసిడిటీ రెగ్యులేటర్లను రెగ్యులర్‌గా వాడితే ఆరోగ్యానికి హానికరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అసిడిటీ సమస్యలు గతంలోనూ ఉండేవి. కానీ, అప్పటివాళ్లు జీలకర్ర, అల్లం, సోంపు, పెరుగు లాంటివి తీసుకొనేవారు. సహజసిద్ధమైన ఈ ఉత్పత్తులు అసిడిటీని తగ్గించడంతోపాటు ఆరోగ్యానికీ హామీ ఇచ్చేవి. కానీ, ఇప్పుడు కాలం మారింది. ఇప్పటివాళ్లు అప్పటికప్పుడే ఉపశమనం పొందడానికి మార్కెట్లలో లభించే యాంటాసిడ్లను ఆశ్రయిస్తున్నారు. ఇవి కొన్ని నిమిషాల్లోనే కడుపు మంటను తగ్గిస్తాయి. కానీ, కొందరు వీటిని రెగ్యులర్‌గా వాడుతుంటారు. అలాంటి వాళ్లలో.. ఈ అసిడిటీ రెగ్యులేటర్లు ప్రమాదకరంగా పరిణమిస్తాయి. పేగుల ఆరోగ్యంతోపాటు జీర్ణవ్యవస్థనూ దెబ్బతీస్తాయి. పరిశ్రమలో తయారయ్యే అసిడిటీ రెగ్యులేటర్లలో సిట్రిక్ యాసిడ్, సోడియం బైకార్బొనేట్ లాంటివి కలుపుతారు. ఇవి కడుపులో సహజంగా ఉత్పత్తయ్యే ఆమ్లాలపై ప్రభావం చూపుతాయి. వాటి ఉత్పత్తి తగ్గుతుంది. దీర్ఘకాలంపాటు వాడితే.. జీర్ణ వ్యవస్థ కుంటుపడుతుంది. దాంతో, తిన్న ఆహారం సక్రమంగా జీర్ణం కావాలంటే.. ఇలాంటి యాంటాసిడ్స్‌పైనే ఆధారపడాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. కాబట్టి, సమస్య ఎక్కువగా ఉన్నప్పుడు మాత్రమే ఈ అసిడిటీ రెగ్యులేటర్లను వాడాలని నిపుణులు సూచిస్తున్నారు. వీటికి బదులుగా.. సహజసిద్ధమైన యాంటాసిడ్లను వాడటం మంచిదని చెబుతున్నారు. ఆహారం జీర్ణం కావడాన్ని వేగవంతం చేయడంలో.. ఆపిల్ సైడర్ వెనిగర్, అజ్వైన్, అల్లం, రాక్ సాల్ట్ సమర్థంగా పనిచేస్తాయి. భోజనానికి ముందు వీటిని కొద్దిగా తీసుకుంటే.. జీర్ణవ్యవస్థ చురుగ్గా మారుతుంది. ఇక భోజనాన్ని బాగా నమిలి తినడం, చల్లని నీటిని దూరం పెట్టడం కూడా మంచి అలవాటు. కొబ్బరి నీళ్లు, మెంతి నీళ్లతోపాటు హెర్బల్ టీ కూడా.. గ్యాస్, కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తాయి. జీర్ణక్రియను వేగవంతం చేసి.. అసిడిటీని తరిమేస్తాయి.

# పర్పుల్ కలర్ క్యాబేజీని తింటే ఇన్ని లాభాలు ఉన్నాయా..?



క్యాబేజీని సాధారణంగా చాలా మంది అంత ఇష్టంగా తినరు. దీని నుంచి వచ్చే వాసన కొందరిలో వికారాన్ని కలగజేస్తుంది. కనుక క్యాబేజీ అంటే పెద్దగా ఇష్టపడరు. కొందరు దీంతో వేపుడు, పప్పు, పచ్చడి చేసుకుంటారు. అయితే క్యాబేజీలో ఎన్నో రకాలు ఉన్నాయి. వాటిల్లో ఆకుపచ్చ క్యాబేజీ, పర్పుల్ క్యాబేజీలను మనం ఎక్కువగా ఉపయోగిస్తుంటాం. సాధారణంగా చాలా మంది ఆకుపచ్చ క్యాబేజీ తింటారు. కానీ పర్పుల్ కలర్ క్యాబేజీని తినడం వల్ల కూడా ఎన్నో లాభాలను పొందవచ్చు. పర్పుల్ కలర్ క్యాబేజీని రెడ్ క్యాబేజీ అని కూడా పిలుస్తారు. ఇది బ్రస్సికా జాతికి చెందినది. బ్రోకలీ, కాలిఫ్లవర్‌లు కూడా ఇదే జాతికి చెందుతాయి. పర్పుల్ కలర్ క్యాబేజీలో అధిక మొత్తంలో ఆంథో సయనిన్స్ అని పిలవబడే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. అందువల్లే పర్పుల్ కలర్ క్యాబేజీ ఆ రంగులో ఉంటుంది. ఇక దీన్ని తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

**గుండె జబ్బులు రాకుండా..:** పర్పుల్ కలర్ క్యాబేజీని పోషకాలకు గనిగా చెప్పవచ్చు. అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఇందులో ఉంటాయి. ఆంథోసయనిన్స్ ఇందులో అధిక మొత్తంలో ఉంటాయి. ఇది ఫ్లేవనాయిడ్స్ జాతికి చెందుతుంది. మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. గుండె జబ్బులు, క్యాన్సర్ రాకుండా చూస్తుంది. ఈ క్యాబేజీలో విటమిన్ సి, కెరోటినాయిడ్స్ కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులను తగ్గిస్తాయి. దీంతో గుండె పోటు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. పర్పుల్ కలర్ క్యాబేజీని రోజుకు ఒక కప్పు మోతాదులో తింటే మనకు రోజుకు కావల్సిన విటమిన్ సి దాదాపుగా లభిస్తుంది. విటమిన్ సి వల్ల రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. కొల్లాజెన్ ఉత్పత్తి అవుతుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.

## రోజూ కచ్చితంగా తినాల్సిందే.. ఎందుకంటే..?

**జీర్ణ వ్యవస్థకు..:** ఈ క్యాబేజీలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేలా చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. పర్పుల్ రంగు క్యాబేజీలో ఉండే ఆంథో సయనిన్స్ కారణంగా బీపీ నియంత్రణలో ఉంటుంది. రక్తనాళాల వాపులు తగ్గిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఈ క్యాబేజీలో ఉండే పొటాషియం బీపీని నియంత్రించడంలో సహాయం చేస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. ఈ క్యాబేజీలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల గుండె జబ్బులు, ఆర్థరైటిస్ రాకుండా చూస్తుంది. ఇందులో ఉండే అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ ఫ్లామేటరీ సమ్మేళనాలు శరీరంలో అంతర్గతంగా, బాహ్యంగా ఉండే వాపులను తగ్గిస్తాయి.

**ఎలా తినాలి..?:** పర్పుల్ రంగు క్యాబేజీలో విటమిన్ కె, క్యాల్షియం, మెగ్నిషియం అధిక మొత్తంలో ఉంటాయి. ఇది ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతాయి. వృద్ధాప్యంలో ఆస్టియోపోరోసిస్ రాకుండా చూస్తాయి. ఈ క్యాబేజీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర సమ్మేళనాలు క్యాన్సర్ రాకుండా చూస్తాయని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. ఇక పర్పుల్ రంగు క్యాబేజీని ఉడికించాల్సిన పనిలేదు. నేరుగా అలాగే తినవచ్చు. కానీ బాగా శుభ్రం చేసి తినాలి. దీన్ని నేరుగా తినలేమని అనుకుంటే తురుం లాగా పట్టి సలాడ్స్, ఇతర ఆహారాల్లో కలిపి తినవచ్చు. పచ్చిగా తినలేమని అనుకునేవారు ఈ క్యాబేజీతో సూప్ తయారు చేసి తాగవచ్చు. లేదా పెనంపై కాస్త వేయించి తినవచ్చు. ఈ విధంగా పర్పుల్ రంగు క్యాబేజీని తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# గణపతి ఆశీస్సులతో దర్యాపూర్ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

## రాపెల్లి రాజయ్య కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం



**లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని**

దర్యాపూర్ గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ దర్యాపూర్ గణపతి మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దర్యాపూర్ సర్పంచ్ రాపెల్లి రాజయ్య కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా రాపెల్లి రాజయ్య మాట్లాడుతూ గణపతి ఆశీస్సులు దర్యాపూర్ గ్రామ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండుతూ ప్రజలందరూ అభివృద్ధి చెందాలని గణపతిని ప్రార్థించినట్లు తెలిపారు. గణపతి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్నదానం చేయడం ఎంతో ఆనందంగా ఉందని, భక్తిశ్రద్ధలతో గణపతిని పూజిస్తూ గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం ప్రత్యేకంగా ప్రార్థించినట్లు రాపెల్లి రాజయ్య తెలిపారు. అన్నదాన కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

రైతులు సంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ రాబడి మార్గాలను అన్వేషించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సూచించారు. స్టేషన్ ఘనపూర్ మండలం రంగరాయగూడెం గ్రామంలో పిఎం కుసుమ్ పథకం కింద స్థానిక రైతు నెలమంచ అజయ్ రెడ్డి ఏర్పాటు చేసిన 2 మెగా వాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై సోలార్ ప్లాంట్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రసాయన రహిత ఇంధనానికి, సౌర విద్యుత్‌కు పెద్దపీట వేస్తున్నాయని తెలిపారు.

బంజరు భూములు లేదా తక్కువ సాగు విస్తరణ ఉన్న ప్రదేశాల్లో ఈ తరహా ప్రాజెక్టులు ఏర్పాటు చేయడం ద్వారా రైతులు విద్యుత్ సంస్థలకు విద్యుత్ విక్రయించి స్థిరమైన ప్రత్యామ్నాయ ఆదాయం పొందవచ్చని అన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి విద్యుత్ ఉత్పత్తి యూనిట్లు రావడం అభినందనీయమన్నారు. ధైర్యంతో ముందుకొచ్చి ప్లాంట్ నెలకొల్పిన రైతు అజయ్ రెడ్డిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, స్థానిక నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మంథని శ్రీ రేణుక ఎల్లమ్మ వినాయకుని ఘనంగా ముగిసిన నిమజ్జన కార్యక్రమం..



**టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్**

పెద్దపల్లి జిల్లా మంథని పాత పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్నటువంటి శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో గత తొమ్మిది రోజులు ఘనంగా పూజలు అందుకున్న వినాయకుడు బుధవారం మంథని గౌడ సంఘం ఆధ్వర్యంలో గోదావరిలో వినాయకుని నిమజ్జనం చేశారు ముందుగా ఈరోజు చివరిగా పూజారి తల్లం శ్రీనివాస్ శర్మ పర్యవేక్షణలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు మంగళ హారతి తీర్థప్రసాదాలు అనంతరం సంప్రదాయ డప్పుసంప్పులతో మంథని శ్రీపాద చౌక్ అంబేద్కర్ చౌక్ నుంచి నేరుగా గోదావరి కి చేరుకొని అక్కడ మంథని మున్సిపల్ వాళ్లు ఏర్పాటు చేసినటువంటి క్రేన్ సాయంతో గోదావరిలో వినాయకుని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు మాచిడి వీర శంకర్ గౌడ్, వారి పాలకవర్గ సభ్యులు మరియు గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు పూదరి సమ్మయ్య, మాజీ క్యాషియర్ కోంఁడ్ర శ్రీనివాస్ గౌడ్, సూరయ్య పల్లె ఉపసర్పంచ్ అరెల్లి సుజిత వరుణ్ గౌడ్, మాచిడి అమ్మ రాజు గౌడ్, పొన్నం చంద్రయ్య మోహన్, భీముని రాములు,తాటి శంకర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 27న చలో యాదగిరి గుట్ట..

## 9వ తెలంగాణ ఉద్యమకారుల వార్షికోత్సవ సభకు ఉద్యమకారులు తరలిరావాలి : మంథని సాయికుమార్



**లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈనెల తేదీ 27 ఆదివారం రోజున యాదాద్రిలో జరిగే 9వ తెలంగాణ ఉద్యమకారుల వార్షికోత్సవ సభకు మంథని నియోజకవర్గ తెలంగాణ ఉద్యమకారులు తరలి రావాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంథని విజయ్ కుమార్, మంథని నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు మంథని సాయి కుమార్, ముత్తారం మండల శాఖ అధ్యక్షుడు బండారి సుధాకర్ లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సాయికుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేరడమే లక్ష్యంగా జరుగుతున్న ఈ వార్షికోత్సవ సభకు ప్రతి ఒక్క తెలంగాణ ఉద్యమకారుడు హాజరయ్యి విజయవంతం చేయాలన్నారు. ప్రతి ఒక్క తెలంగాణ ఉద్యమకారుడు సభకు వచ్చేటప్పుడు ఉద్యమ కాలంలో చేసిన కార్యక్రమాలకు సంబంధించిన ఉద్యమ డాటా తెచ్చుకో వాలని ఆయన గుర్తు చేశారు. ఉదయం 11 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం జిట్టా బాలకృష్ణారెడ్డి ప్రాంగణం, యాదగిరిగుట్ట అని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# డి.జే లకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి లేదు - రీల్స్, సెల్ఫీల పేరుతో ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలి : జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల**

గణేష్ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించనున్న గణేష్ నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సజావుగా జరిగేలా జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా గణేష్ నిమజ్జనోత్సవాల సందర్భంగా సుమారు 700 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

జిల్లా పరిధిలోని ప్రధాన పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో జరిగే గణేష్ నిమజ్జన కార్యక్రమాలపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించిందని, శోభాయాత్రలు వెళ్లే మార్గాలు, ప్రధాన కూడళ్లు, నిమజ్జన ప్రాంతాలు, రద్దీగా ఉండే ప్రదేశాల్లో పోలీసు సిబ్బందిని మోహరించడంతో పాటు సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకునేలా పోలీస్ అధికారులు సమన్వయంతో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.

నిమజ్జన ప్రాంతాల్లో భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన చోట భారీ క్రేన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిమజ్జనం సందర్భంగా నీటిలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా స్థానిక గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు.

గణేష్ శోభాయాత్రలు సజావుగా సాగేందుకు ట్రాఫిక్ నియంత్రణపై కూడా ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. శోభాయాత్ర మార్గాల్లో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చోట ట్రాఫిక్ మళ్లింపులు, బారికేడింగ్ వంటి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. శోభాయాత్ర సమయంలో అత్యవసర వాహనాలకు, అంబులెన్స్‌లకు ఎలాంటి ఆటంకం కలగకుండా నిర్వాహకులు సహకరించాలని కోరారు.

డి.జే లకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి లేదు: డీజేలు, అధిక శబ్దంతో కూడిన సౌండ్ సిస్టమ్స్ వినియోగం విషయంలో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని,అధిక శబ్దం వల్ల వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు, విద్యార్థులు, ఇతర ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. పోలీసుల సూచనలకు విరుద్ధంగా వ్యవహరించడం, శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడటం, నిబంధనలు ఉల్లంఘించడం వంటి వాటిని అనుమతించబోమని స్పష్టం చేశారు.

రీల్స్, సెల్ఫీల పేరుతో ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలి:



గణేష్ శోభాయాత్ర సమయంలో రీల్స్, సెల్ఫీలు తీసుకునే క్రమంలో ప్రమాదకరంగా వాహనాలపైకి ఎక్కడం, క్రేన్లు లేదా విగ్రహాలపైకి ఎక్కడం, నీటి ప్రాంతాల వద్ద ప్రమాదకరంగా సెల్ఫీలు తీసుకోవడం, వాహనాల కదలికలకు అడ్డుగా నిలబడటం వంటి చర్యలకు పాల్పడవద్దని సూచించారు. సోషల్ మీడియాలో వీడియోలు, రీల్స్ కోసం తమ ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకోవద్దని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత భద్రతతో పాటు ఇతరుల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకోవాలని కోరారు.

శోభాయాత్ర సమయంలో యువత అత్యుత్సాహానికి గురికాకుండా సంయమనం పాటించాలని, మద్యం సేవించి నిమజ్జన కార్యక్రమాల్లో పాల్గొనవద్దని, వాహనాలను నిర్లక్ష్యంగా లేదా వేగంగా నడపవద్దని సూచించారు. ముఖ్యంగా గణేష్ విగ్రహాలను తరలించే వాహనాలపై అధిక సంఖ్యలో వ్యక్తులు ప్రయాణించకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గణేష్ నిమజ్జనోత్సవాలు శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, ఆర్అండ్‌బీ, విద్యుత్, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక తదితర శాఖలతో సమన్వయంతో చర్యలు చేపట్టినట్లు తెలిపారు.పోలీసు అధికారులు, సిబ్బంది 24ఐ7 అప్రమత్తంగా ఉంటూ ప్రతి ప్రాంతంలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎక్కడైనా సమస్య తలెత్తితే వెంటనే స్పందించేలా ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచినట్లు చెప్పారు.

గణేష్ ఉత్సవ కమిటీలు, నిర్వాహకులు పోలీస్ శాఖ సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ పోలీసులకు సహకరించాలని శోభాయాత్ర సమయంలో క్రమశిక్షణ పాటిస్తూ, నిర్ణయించిన మార్గాల్లోనే విగ్రహాలను తరలించాలని సూచించారు. ప్రతి ఒక్కరి సహకారంతో గణేష్ నిమజ్జనోత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా జరిగేలా జిల్లా పోలీస్ శాఖ అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని తెలిపారు.

# టీజేజేఏసీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా చేరాల రవీందర్ నియామకం

**లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని**



చేరాల రవీందర్

తెలంగాణ జర్నలిస్టు జాయింట్ యాక్షన్ కమిటీ (టీజేజేఏసీ) విస్తరణలో భాగంగా పలు జిల్లాల నూతన అధ్యక్ష, కార్యవర్గాలను రాష్ట్ర కమిటీ ప్రకటించింది. రాష్ట్ర చైర్మన్ తొగరి కరుణాకర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా చేరాల రవీందర్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకాలలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మూడు జిల్లాల అధ్యక్షులు మరియు నాలుగు ప్రధాన కార్యదర్శులను ప్రకటించారు. మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా తక్కళ్లపల్లి శ్రీనివాస్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా మందుల బాలకృష్ణ నియామకం కాగా.. భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొండం నాగరాజు, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఖాజా గౌస్ ఉద్దీన్, నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అనగందుల సతీష్, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాయికిని జనార్దన్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్ తొగరి కరుణాకర్ మాట్లాడుతూ.. సమాజ సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తూ, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తున్న జర్నలిస్టులకు తగిన గుర్తింపు, న్యాయం జరగడం లేదన్నారు. వివిధ రంగాలకు శాసనమండలిలో ప్రాతినిధ్యం ఉన్నట్లుగానే, జర్నలిస్టుల సమస్యలపై శాసనమండలిలో గళం వినిపించేందుకు వీలుగా గవర్నర్ కోటాలో మూడు ఎమ్మెల్సీ స్థానాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ సాధనే లక్ష్యంగా జర్నలిస్టులందరూ టీజేజేఏసీ ఆధ్వర్యంలో ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. త్వరలో హైదరాబాద్ వేదికగా నిర్వహించ తలపెట్టిన 'జర్నలిస్టుల సమరభేరి' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. తనపై నమ్మకంతో పెద్దపల్లి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర చైర్మన్ తొగరి కరుణాకర్ రాష్ట్ర నాయకత్వానికి చేరాల రవీందర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు.

# గణపతి సేవకుడు హనుమంతరావుకు ఘన సన్మానం



**(ప్రత్యక్షసాక్షి, రంగసాయిపేట)**

వరంగల్ నగరంలోని రంగసాయిపేటలో గల రుద్రమ నగర్ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత 25 సంవత్సరాలుగా గణపతి నవరాత్రులు నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా అధ్యక్షులు పసుపులేటి హనుమంతరావు కాలనీవాసులను మమేకం చేసి ఎంతో భక్తిశ్రద్ధలతో గణపతి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు ప్రతి సంవత్సరము సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు భగవద్గీత పారాయణం మొదలగు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వీరామముగా చేపడుతున్న అధ్యక్షులను ఈ 25వ సంవత్సరంలో గణపతి నవరాత్రులలో రుద్రమాంబ నగర్ ఉత్సవ కమిటీ తరఫున ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి పూజలో పాల్గొనడం. సాంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహిస్తున్న రంగసాయిపేట స్థానిక పురోహితులు వెలిదే నరసింహమూర్తి, ప్రభాకర్ శాస్త్రి గార్లు గణపతి కి ప్రతి దినము ఉదయం సాయంత్రం పూజలు నిర్వహించారు భక్తి భావంతో ఏదైనా సాధించవచ్చు అని అందరూ కలిసికట్టుగా ఉండి నన్ను భక్తి కార్యక్రమాలు చేసేందుకు కాలనీవాసులు సహకరించినందుకు నాకు చాలా ఆనందదాయకంగా ఉందన్నారు ఇలాంటి కార్యక్రమాలు చేసేందుకు కాలనీ వాసుల సహకారాలు ఇలాగే ఉంటే మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తానని హనుమంతరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రుద్రమ నగర్ గణపతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు పసుపులేటి హనుమంతరావు, కర్ణ వేణుగోపాల్, కొంగరి లక్ష్మీనారాయణ, బత్తుల సుదర్శన్,కొంతం వెంకన్న, బోడ కృష్ణ,మట్టపల్లి దేవేందర్,ఆకుల మహేందర్, రాచమల్ల రాజేష్, సతీష్,పసుపులేటి పూర్ణచందర్, గుండు దిలీప్ కుమార్, పోగుల సుతేజ్, సిద్ధార్థ, కుశాల్,రాజ్ కుమార్,బోగోజు రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# గంగమ్మ ఒడిలోకి గణనాథులు వైభవంగా గణేష్ శోభాయాత్ర..

**డి ఆర్ స్వామి ప్రత్యక్ష సాక్షి రామకృష్ణాపూర్**





పట్టణంలోని వివిధ కాలనీలలో గణపతి నవరాత్రులు సందర్భంగా ప్రతిష్టించిన గణనాథుడికి బుధవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణేష్ నిమజ్జన శోభాయాత్ర ఊరేగింపును చేపట్టారు. పట్టణంలోని పురవీధుల నుండి డప్పు చప్పులతో ఆట పాటలతో నృత్యాలు చేస్తూ గణేష్ నిమజ్జన శోభాయాత్ర వైభావంగా నిర్వహించారు. రాజీవ్ చౌక్ లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణనాధులకి ఘన స్వాగతం పలికారు అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు గంగమ్మ ఒడిలోకి గణనాధులను చేర్చారు పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆర్కేపీ పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఉప్పలయ్య కమిషనర్ మురళీకృష్ణ మందమర్రి సీఐ రమేష్ ఎస్ఐ శ్రీధర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ సిపిఐ బిజెపి నాయకులు కౌన్సిలర్స్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు..

**ఎం లక్ష్మీ - ప్రత్యక్ష సాక్షి (కూకట్‌పల్లి)**



టి పి సి సి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక రాజకీయ పరిస్థితులపై పలు విషయాలను చర్చించినట్లు సమాచారం.

ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిది సత్యం శ్రీరంగం, కూకట్పల్లి బాలాజీ నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు వి. రాజేష్ గౌడ్, కెపిహెచ్బి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు అరవింద్ రెడ్డి, బాలాజీ నగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు రాజ్ పుత్, కాంగ్రెస్ యువ నాయకులు బచ్చు నాగమల్లేశ్వరరావు మనీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు,

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com